THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 298 ** హైద్రాబాద్, సోమవారం, 15-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27.0
అర్ధ సంవత్సరానికి	14.0
మూడు నెలలకు	7.00
విడిశాఖ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

నెహ్రూ మార్గానుసరణమే ప్రగతికి శరణ్యం

న్యూఢిల్లీ, నవం 14: పార్లమెంటు సెంట్రల్ హాలులో నెహ్రూ 76 వ జయంతిని జరుపడానికి ఏర్పాటైన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు మాట్లాడుతూ నెహ్రూ అడుగుజాడల్లో నడువడానికి జీవితాంతం సంకల్పం చేయాలని కోరారు. నెహ్రూ మార్గానుసరణమే దేశప్రగతికి శరణ్యమన్నారు. నవభారత నిర్మాణానికి నవసమాజ నిర్మాణానికి స్థయిర్యముతో ప్రగమించడానికి నడుముకట్టాలని ప్రధాని ప్రబోధించారు. నెహ్రూ నిర్ధారించిపోయిన అలీన నహజీవన విధానాల పట్ల జాతి విశ్వాసాన్ని ప్రధాని శ్రీశాస్త్రి నేడు పునరుద్ఘాటించారు.

అధికోత్పత్తిని ప్రోత్సహిస్తూ బ్లాకుకు 2 లక్షల చొప్పున మంజూరు

కేవలం ఉచిత విద్య ఫలిత మీయదు

బాలబాలికలకు పుష్టికరాహారం, ఇతర వసతులు కల్పించడం ముఖ్యమని గవర్నర్ హెచ్చరిక

హైదరాబాద్, నవం. 14

శిక్షణ సంక్షేమాన్ని గురించి ఉపన్యాసాలవల్ల లాభంలేదని ముఖ్యంగా గ్రామ ప్రాంతాలందలి బాలల అభ్యున్నతికి ప్రయోగాత్మకమైన చర్యలు గైకొనాలనీ బాలల దినోత్సవసందర్భంగా ఈ సాయంత్రం రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళై ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ మండలించారు.

బాలబాలికలకు ఉచితవిద్యా సౌకర్యం కల్పించి ఊరుకుంటే సరిపోదు. వారికి పుష్టికరాహారంలేదు. సరైన వస్త్రాలు, పాఠాలు నేర్చుకొనేందుకు తగు వసతులు ఉండడంలేదు. కాబట్టి సరైన శిక్షణ సంక్షేమాన్ని పాటించాలంటే అధికారులు ముందు బాలబాలికలందరకు పుష్టికరాహారం, తగు వస్త్రాలు, ఉత్తమవిద్య లభింపజేయాలి. ఉత్తమవిద్య లభింపజేయాలంటే

ఎక్కువ గోధుమ దిగుబడికి ఏం చేయాలో విస్తరణ శాఖోద్యోగులు చెబుతుంటే వింటున్నాడు నిహాలూరాం.

విజయానికి ఒకటే దారి

అవును. విజయానికి చాల సులువయిన దారి ఒకటే! అది ఏమిటంటే కష్టపడి పనిచేయడం.

చౌదరీ నిహాలూరాం కథనించే మీరూ ఒప్పుకుంటారు విజయానికి మరొక దారిలేదని.

పంజాబ్‌లోని రోహతక్ జిల్లా గ్రామం భగవతిపూర్‌కు చెందిన రైతు చౌదరి నిహాలూరాం ఏమీ పండని బీడు నేల నుండి రాష్ట్రస్థాయి పోటీలో పరుసగా బహుమతులు గెలిచినవంటలు పండించాడు నిహాలూరాం! అది ఎట్లా సాధ్యమయింది? ఇదుగో చదవండి.

పరిహీనేళ్ళ క్రింద నిహాలూరాం యొక్క వడమారు హెక్టేర్ల పొలం ఒట్టి బీడు భూమిగా వుండేది. బాగు పరిగా పడివేసి కాదు. పైరులు చాల చాల తక్కువ దిగుబడిని నిచ్చేవి. ఇంతోటి భూమిలో ఒక మూల ఇటు కలబట్టి ఒకటి వుండేది- "అంతటి నిరాశాజనకమైన దృశ్యం మరొకటి వుండదు. ఆ పొలంలో పగటిపూటే దయ్యాలు కన్పించేవి-" అని వర్ణించాడు నిహాలూరాం.

ఈ భూమి నుండి బంగారం పండించడానికినిర్ణయించాడు నిహాలూరాం. మొదట ఆ భూమినంతా చదునుచేసి, బీడు భూమిని సాగులోకి తీసుకొద్దామని నిశ్చయించాడు వాళ్ళ కుటుంబమంతా కలిసి, మరొకరి సాయం లేకుండా, రాత్రింబగళ్లు పనిచేస్తే ఒక ఏడాదికి పూర్తయింది ఆ పని.

తర్వాత సమస్య - అంత తక్కువ రకం భూమి నుండి మంచి పంటలు పండించడం ఎట్లా అన్నది. వచ్చియాకు మొక్కలను ఎరువులేసం పెంచుమనిలో ఇచ్చాడు ఆ పూరి గ్రామ సేవక్. అతడే నిహాలూరాం ఏయే పంటల నెవుతెవుడు పండించాల్సిందీ, ఏయే రకాల నెన్నతోవల్సిందీ జాగ్రత్తగా ఏమేమీ చేయవల్సిందీ-అన్నీ చెప్పాడు. "ఆయన సలహా సాయమూ లేకపోతే నేనేమీ సాధించి వుండలేను"అంటాడు నిహాలూరాం.

గ్రామ సేవక్ సలహాల మేరకు దీక్షతో కృషిచేయగా క్రమంగా మంచి ఫలితాలు వస్తాయి. జిల్లా స్థాయి పోటీలలో ఎక్కువ ప్రతి దిగుబడికి 1958 లోనూ, ఎక్కువ గోధుమ దిగుబడికి 1964 లోనూ బహుమతులు లభించాయి! రోహతక్ బ్లాక్ కతటికీ-చక్కగా వున్న పొలానికేనే బహుమతి కూడా నిహాలూరాంకే వచ్చింది అతడి ఎద్దజతకూ ఒక ఉత్తమ బహుమతి వచ్చింది.

పాత, కొత్త పద్ధతుల మధ్య గల తేడాలు తెలుసుకున్న నిహాలూరాం తనకు కావలసినట్టి సలహాలకు సాయానికి బ్లాక్, జిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగుల దగ్గరికి వెళ్ళాడు. పరూ అతి శ్రద్ధగా అతడి పొలానికి వచ్చి చూసి సలహా లిచ్చేవారు, కొన్ని వేలు రకపు పరీక్షల్లను అతనికి ఉచితంగా ఇచ్చారు.

నిహాలూరాం తెరకు పండించడానికి పూనుకున్నాడు. వ్యవసాయశాఖ వారు చెప్పిన వంగడాన్ని ఎన్నుకున్నాడు. తెరకు అభివృద్ధి అధికారి సలహాలను తుచ తప్పకుండా పాటించాడు. ప్రత్యేకమైన విజయం సాధించాడు. 116, 62, 68 సవత్సరాలలో పంజాబు రాష్ట్రమంతటికీ ఎక్కువ తెరకు దిగుబడి సాధించి బహుమతులు గెలుచుకున్నాడు నిహాలూరాం 198 లో అతడి తెరకు దిగుబడి దేశమంతటిలో మూడవ స్థానం ఆక్రమించింది ఇందుకు అతనికి ఒక పతకమూ వెయ్యి రూపాయలూ లభించాయి.

అవుడు నిహాలూరాంతెరకుగోధుమ పండించడంలో ప్రవీణుడయ్యాడు.

తెరకు పంటకు ముందు. పచ్చియాకు ఎరువులేసే పద్ధతిలో పరిణామం దున్నుతాడు. హెక్టేరుకు 50 క్వింటాలుల చొప్పున పశువుల పెంట తోలిస్తాడు.

తెరకు మొక్కలను -"అగలాల్-8" అన్న (మెట్రికులేషన్ కాంపౌండ్) మందులో ముంచి తీస్తాడు. ఇందువలన మొక్కలు త్వరగా అంకురిస్తాయనీ, వాటికి చెదపురుగుల బెడద వుండదనీ అంటాడు నిహాలూరాం.

వాట్లతోబాటుగా శాస్త్రీయం అమ్మోనియం నైట్రేట్, సూపర్ ఫాస్ఫేట్ల మిశ్రమాన్ని హెక్టేరుకు 2 వన్నర క్వింటాలుల చొప్పున వేస్తాడు. దీనివలన చిన్న మొక్కలకు ఆహారం సిద్ధంగా వుంటుంది అంటాడతడు.

ఆర్. సి. వత్స్

వరుసల మధ్య 60 సెంటీమీటర్ల దూరం వుండేటట్లు కమ్ముకు కమ్ము ఎదురుగా మొక్కల్ని నాటాడు. పంటలో మొదటిపాలి మట్టి తిరగతీసి నీరు పెట్టాడు. మేలో రెండవసారి జూన్‌లో మూడవసారి హెక్టేరుకు 2 వన్నర క్వింటాలుల శాస్త్రీయం అమోనియం నైట్రేటు వేసి పైపాటు చేశాడు. జూన్ తర్వాత చెరకు పైరుకు ఎరువులు వేయరాదని, వేస్తే అవసరపు విలకలు బయలుదేరుతాయి అని అతడి అభిప్రాయం.

పైరుచీడపురుగుల వాకవడకుండా శ్రద్ధతీసుకున్నాడతడు. పైరిల్లా, గుర్దాస్‌పూర్ బోరల్ వంటి పురుగుల నివారణకై ఆగస్టులో ఎండ్రిను చల్లాడు. చెరకు కోసితర్వాత మోళ్ళపై ఎండ్రిన్ చల్లాడు. ఎర్రి తెగులు కనపడగానే అది ఆశించిన మొక్కలన్నిటినీ పీకి తగలపెట్టాడు.

ఇంత కృషికి ఫలితంగా అతడి చెరకు పైరునుండి సగటున హెక్టేరుకు 1200 క్వింటాలుల దిగుబడి లభించింది. పోటీలో పాల్గొన్న మడిలో హెక్టేరుకు 1658 క్వింటాలుల చెరకు పండింది. ఇది ఆ జిల్లాకంతటికీ ఎక్కువ దిగుబడి. గోధుమ దిగుబడి హెక్టేరుకు 87 క్వింటాల్సు-అంటే ఆ జిల్లా సగటుకు నాలుగింతలు.

"ఈ హెచ్చు దిగుబడుల కీలమంతా నేను పొలంపట్ల వహించే శ్రద్ధయే కారణం. పచ్చియాకు ఎరువు వేస్తాను. మా పశువుల పెంట యావత్తూ కంపోస్టు గొయ్యికి పోతుంది కాని వృథా కాదు పొలంలోను, గట్ల మీదను ఒక్క అలువు మొక్కయినా లేకుండా శ్రద్ధవహిస్తాను నేను. బాగా పాలు కావాలంటే ఆవుకెట్లా ఎక్కువగా, పుష్టిగా ఆహారం పెట్టాలో, మంచి దిగుబడులకోసం పొలానికి అంతే చేయాలి. ఏ చిన్న విషయం లోనూ అశ్రద్ధ పనికిరాదు నేనిచ్చిన సాగు పద్ధతులను తు చ తప్పకుండా పాటించాలి." అన్నాడు నిహాలూరాం

ఇటు పైపున్న గోధుమ పైరు చూపిస్తూ "ఇదుగో నా దృష్టి అంతా అదిగో ఆ పైరు పైనవుంది. రాష్ట్రములో అత్యధికమైన గోధుమ దిగుబడి సాధించిన ఎకరా ట్రాక్టరు బహుమతి నాకు లభిస్తుంది. ఆ గోధుమ మడి నాకు ఎట్లాగైనా సంపాదించి పెట్టాలని పట్టుదల పెట్టుకున్నాను." అన్నాడు.

అంత దీక్షకు, అతడి పైరు మీద చిత్తశుద్ధికి - నిహాలూరాం అతడు తప్పక సాధించగలడనే అనిపించింది.

(ఎస్.ఐ.యు)



వ్యవసాయ శాఖాధికారులు సిఫార్సు చేసిన కో-312, కో-శే-48, కో-419 చెరకు రకాలను పైరుపై అత్యధికమైన దిగుబడులు సాధించాడు చౌదరీ నిహాలూరాం.

హైదరాబాదు వీర కుమారుడు:-

లెఫ్టినెంట్ కర్నల్ ఎ. బి. తారాపోర్

ఇరవై రెండు రోజులపాటు జరిగిన మొన్నటి భారత-పాకిస్తాన్ పోరాటంలో వీర సంగ్రామం లంకరించిన లెఫ్టినెంట్ కర్నల్ ఎ. బి. తారాపోర్ వీరగాధ యిది. హైదరాబాదుకు చెందిన యీ యన "పూనాహార్స్" రెజిమెంటులో పనిచేసేవారు. దేశంలో లభించే అత్యున్నత పురస్కారం "పరమ వీరచక్రం" వీరికి బహూకరించబడినది.

పాకిస్తాన్‌తో ఇరవై రెండు రోజుల పాటు జరిగిన యిటీవలి పోరాటంలో అత్యంత ధైర్యసాహసాలను ప్రదర్శించిన సాయుధబల సభ్యులకు వీరోచిత పురస్కారాలు జాబితాను అక్టోబరు 16 వ తేదీన భారత రాష్ట్రపతి కటించారు. యుద్ధ రంగంలో అసమాన ధైర్య సాహసాలను ప్రకటించినందుకు దేశంలో అత్యున్నత పురస్కారం పరమ వీరచక్రం బహూకరించబడిన లెఫ్టినెంట్ కర్నల్ ఎ. బి. తారాపోర్ యీ జాబితాలో మొట్టమొదటి వాడు. ఈయన 1939 లో హైదరాబాదు సైన్యంలో ప్రవేశించాడు.

"ది పూనాహార్స్" అనే రెజిమెంట్ యీయన ఆధ్వర్యం క్రింద ఉన్నది పశ్చిమ పాకిస్తాన్‌లోని ఛిల్లోరాను పట్టణంవద్దనే ప్రధానంగా ఎదురైన వత్తిడిని సడలించే పని యీయనకు అప్పగించబడింది. ఆ సందర్భంలో పాటన్ టాంకులతో కూడిన పాకిస్తానీ సాయుధ కవచదళంతో తలపడి వీరస్వర్గమలంకరించారు. ఈయన ఆధ్వర్యంలోని రెజిమెంట్ పాకిస్తాన్‌తో శత్రుగుండ్ల ప్రాకారాన్ని కూడా లెక్కచేయక ముందుకు చొచ్చుకుపోయి, ఛిల్లోరాను ముట్టడించడానికి కడపటి స్థావరాన్ని పర్యవసానంగా నిరోధించడానికి వీలుగా క్రమ భూభాగంలోకి పురోగమించింది.

సెప్టెంబరు 11 న పోరాటంలో యీయన ఎడమచేతికి తుపాకీగుండు రవ్వతగిలి గాయమయ్యింది. పోరాట స్థలం నవలగలదై వైద్యశాలకు తీసుకుపోవలసిందిగా సలహా యివ్వబడింది. కాని ఆయన అందుకు నిరాకరించారు.

జీపుమీదవుంచి చెరకుతోటలలో దాచబడిన ఒక పాకిస్తాన్ ఆర్. సి. ఎల్. ఫిరంగి యీయన టాంకుపైకి ఆకస్మాత్తుగా లంఘించింది. ఆర్. సి. ఎల్. ఫిరంగి శాలూకు కవచ విచ్ఛేదక గుళ్ళు యీయన టాంకును బాగా నష్టపరచినప్పటికీ తారాపోర్ అత్యంత సాహసంతో దానిని ఎదుర్కొని చివరకు దానిని చిన్నాభిన్నం చేసివేశాడు. ఆ తర్వాత మరో టాంకు మీద కు లంఘించాడు. చుట్టూ గుళ్ళవర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా విశ్రాంతి చిఅనేక శత్రు టాంకులను నాశనం చేశాడు రెండురోజులపాటు పగలూ రాత్రి శత్రు ఫిరంగి బాల్పులపధ్య ఉండి, శత్రుదాడులకు ప్రతిస్పందించి, సియాల్‌కోట-చాలిండా - సరూవల్ రైలుమైను దాటి జమ్మూ చేరుకున్నాడు. సెప్టెంబరు 16 న యీయన తన రెజిమెంటుతో ముందుకు చొచ్చుకుపోయి చాలిండాను వదలిపెట్టి బూబోర్డ్ వద్దకు అడ్డుకుంటు మైన కలిగించేసుకున్నారు

ఛిల్లోరా విషయంలో యీయన అసాధారణ ధైర్యంతో వ్యవహరించడం గా

[illegible] ఆ గోధుమ మడి వాడు [illegible] సంపాదించి పెట్టాలని [illegible] అన్నాడు.

అంత దీక్షకు, అతడి పైరు మీద చిత్తశుద్ధికి - నిహాలూరాం అతడు తప్పక సాధించగలడనే అనిపించింది.

(ఎస్.ఐ.యు)

తుది శ్వాసవరకు పోరాడుతూనే ఉన్నది.

అతని వ్యక్తిగత వస్తువులలో ఉక్కు చేతికర్ర మీకు కనబడుతుంది. దానిని కర్నల్ ఎంతో ప్రేమతో చూచేవాడు. దానిని జ్ఞాపకార్థముగా తన వద్ద ఉంచాడు. ఈ కర్ర ఒక పాకిస్తాన్ జీ. ఓ. సి. కి చెందినది. ఆ జి. ఓ. సి. హెడ్ క్వార్టర్స్‌తో సహా ఆ యన జీపు ధ్వంసము చేయబడినది.

పూనా హార్స్ 1857 ఫిబ్రవరి 8 న ఖూషబ్ రంగములో సాధించిన విజయమే ఆయన రెజిమెంటు చరిత్రలో ఘన విజయముగా చెప్పబడుతున్నది. 8 వ లైట్ కావెలరీతోపాటు లెఫ్టినెంటు కర్నల్ తారాపోర్ నాయకత్వములో ఉన్న పూనా హార్స్ ఆ రోజు జనరల్ షుజాఉల్ ముల్క్ నాయకత్వములో ఉన్న పర్షియన్ సైన్యాలను ఎదుర్కొవాలని ఆదేశించబడినది ఆరోజు ఉదయము 10 గంటలకు సమరం ప్రారంభమైంది. పర్షియన్ సైన్యాలను చిత్తుగా ఓడించారు. ఇన్ఫాంట్రీ అధిగమించలేనంత త్వరగా శత్రు సైన్యాలు కదలి వెళ్ళుతున్న కారణముగా యుద్ధ చర్యల బాధ్యత పూర్తిగా కావెలరీపై పడింది.

గతంలోని కావెలరీ యేనాటి సాయుధ శకటదళమని గుర్తించాలి ఛిల్లోరా యుద్ధ రంగములో కనిపెట్టబడిన టాంకులు, ఆధునిక ఆయుధాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి భయానక పరిస్థితులలో ఆధునిక ఆయుధాలను మాత్రమే ఎదుర్కొగల సమర పరిస్థితులలో పూనాహార్స్ దళం ప్రదర్శించిన సాహసము భూపాల్ యుద్ధరంగమునకు మించినట్టిది.

ఆయన తండ్రి ఎవరి వారసత్వమునుతుడైన కర్నల్? ఇటువంటి వీరులు ఏవిధంగా తయారయ్యారు? ఈయన తండ్రి, ఆ తని తాతవలె. పూర్వపు హైదరాబాదురాష్ట్రములోని కస్టమ్స్ డిపార్టుమెంటులో పనిచేసేవాడు. ఉర్దూ, పర్షియన్, హిందీ మరియు గుజరాతీ మొదలయిన వివిధ భాషలలో పాటవంగలిగిన గొప్ప పండితుడు యీయన తండ్రి. అనర్గళమైన వక్తృత్వము కలిగిన కవి గనుక ఆయన సాహిత్య వర్గాల్లో అత్యధికముగా ప్రేమించబడేవాడు. ఉన్నతమైన ఆశయాల, ఆదర్శాలతో, నిస్వార్థచింతన గలవాడు గనుక, ఆయన తన కొడుకులలో గూడా వాటిని పుణికివేయదలచినట్టి ప్రయత్నించాడు. వాయకత్వం లోను, ధైర్యసాహసాలలోను కర్నల్ తారాపోర్ ప్రదర్శించిన గణనీయమైన గుణగణాలు ఆయన కుటుంబ సాంప్రదాయాల వల్ల వచ్చినవే అని చెప్పవచ్చు. ఆయన పరమ్‌వీర్‌చక్ర బహుమతిని పొందిన తర్వాత సహాధికారి ఒకరు ఆయన గుణగణాలను గూర్చి అన్నమాటలివి: "ఒకసారి ఒక విధానంలోపనిచెయ్యాలని అనుకొంటే పరిణామాలు, త్యాగాలు ఎటువంటివయినా ఆ విధానానికి అతను కట్టుబడి ఉండేవాడనే గర్వంతో వ్రాస్తున్నాను. ఇటువంటి సాహసాన్ని ప్రదర్శించడములో అతను వీరులందరనీ మూర్తీభవింపజేసినాడు".

తొలిజీవితం. అతని తొలిజీవితంలోకి తొంగిచూద్దాము. 1939లో యువకుడైన అది తారాపోర్ హైదరాబాదు సైన్యంలో చేరాడు. బెంగుళూరులో రెగ్యులర్ శిక్షణ అయినతర్వాత, ఫస్టు హైదరాబాదు లాన్సర్స్‌లో ఆయన రెండవ లెఫ్టినెంట్‌గా నియమితుడయ్యాడు. రెండవ ప్రపంచ సంగ్రామంలో యీ రెజిమెంట్ మధ్యప్రాచ్యములో పోరాడింది. హైదరాబాదు సైన్య ఇండియన్ యూనియన్ బలాలలో విలీనమైనప్పుడు తారాపోర్ పూనాహార్సస్ రెజిమెంటులో నియమింపబడ్డాడు. 1952లో యీ రెజిమెంటు ఆమ్మూలో నియమితమైంది. 1984 అర్మోర్డుకోర్‌లో చేరిన తర్వాత ఆయన విదేశాలకు శిక్షణ నిమిత్తము పంపబడ్డాడు. లావోస్‌కు ఆయన భారత ప్రతిస్థానానికి ప్రతినిధిగా వెళ్ళారు. అమ్మూనగరంలోని సెంట్రలియన్ టాంకు డ్రైవింగ్ మరియు నిర్వహణ నిర్బంధంలో ఉన్న తర్వాత కర్నల్ పదవిని పొంది అహమద్‌నగరులో స్కూల్ ఆఫ్ కమాండర్ పదవిని స్వీకరించాడు.

పూనాహార్స్ నాయకత్వాన్ని తారాపోర్‌కు అందిస్తూ అప్పటివరకు కమాండరుగా పనిచేసిన తను తన అండర్ అప్ ది డేలో ఇలా అన్నాడు "కొత్త కర్నల్ ఆధిపత్యంలో యీ రెజిమెంట్ ఉన్నత వైభవశిఖరాలను అందుకొనగలదని నా విశ్వాసము" ఈ మాటలు ఎంత యథార్థంకాగలవో ఎంతటి వ్యక్తిగత త్యాగంతో కొత్త కర్నల్ యీ రెజిమెంటును ఉన్నత శిఖరాలకు తీసుకపోగలడో, ఆ ఘన కార్యంతో, వారి సాహసగాథల ఉత్తేజకరధ్వనులతో దేశం ఏ విధముగా ప్రకంపితంకాగలదో అన్నదుఆయనకు ఏమాత్రము తెలియదు ఈ జాతీయ వీరుని అభినందనం చేయడము ద్వారా భారతదేశపు లౌకిక ప్రజాస్వామిక వ్యవస్థలోని ప్రజలు శాంతితో జీవించడానికి ప్రాణత్యాగం చేసిన యితరులకు గూడా మన జోహారులు అర్పిస్తున్నాను.

దొగ్రయ్, పర్షి ప్రాంతాలలో హోంమంత్రి పర్యటన

పాకిస్తాన్ మరొకసారి దాడి చేయవచ్చని హెచ్చరిక

అమృతసర్, నవంబరు 14

పాకిస్తానీటాంకుల పాలిటి స్మశానవాటికగా పేరుగాంచిన దోగ్రాయి, పర్షి ప్రాంతాలను హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న చూశారు. ఆ రంగాలలోని మన జవానులతో ముచ్చటించి పాకిస్తాన్ దురాక్రమణను జయప్రదంగా అతి మొందించిన వారిని అభినందించారు. రెండురంగాలలోని సైనికులనూ ఉద్దేశించి వేరువేరుగా ప్రసంగించారు.

ప్రపంచంలో చైనా, పాకిస్తానులు రెండే యుద్ధానికి ఉవ్విళ్లూరుతున్నాయని శ్రీ నందా ఈ ఉపన్యాసాలలో చెప్పారు.

తనఆర్థికవిధానాన్ని ప్రజాస్వామిక పద్ధతిలో నిరంతరాయంగా అభివృద్ధి చేసికొనుటకు వీలుగా దేశ రక్షణకు భారతదేశం పూనుకొనవలసివచ్చిందన్నారు

యుద్ధములో సంభవించిన ఓటమి పాకిస్తానుకు పాఠంగరపలేదనీ జూదగానివలె మరొకసారి విజయాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్నదనీ అంటూ పరోక్షసారి యుద్ధం సిద్ధంగా వున్నదనీ అందుకు జవానులు సిద్ధముగా వుండాలని హోంమంత్రి హెచ్చరించారు, జవానులకు ప్రజల అండ ఎప్పుడూ వుంటుందని కూడా హామీనిచ్చారు.

బ్రిటన్ నుండి భారత దేశానికి ఆయుధాలు

వాణిజ్య లైసెన్సులేవీ నిరోధించబడలేదట

లండన్, నవం 14

బ్రిటన్ సంస్థలనుండి భారతదేశము వాణిజ్యరీత్యా క్రయంచేసే సాయుధాలు మందుగుండు సామగ్రి, మిలిటరీ విడిభాగాలు ఎగుమతి చేసేందుకు లైసెన్సులు ఇవ్వడములో బ్రిటన్ ప్రభుత్వం ఏమీ నిబంధనలు ఉంచడం లేదని అధికార వర్గాలవారు తెలుపుతున్నారు.

భారత దేశం ఆయుధాలకు, మిలిటరీ విడిభాగాలకుగాను భారత ప్రభుత్వం కొనదలిచి పెట్టిన ఇండెంట్లకు సంబంధించి అట్లాంటి మధ్య ప్రాంతాల వరకూ చేరిన వాణిజ్యపు లైసెన్సుల్ని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించిందనీ ఇంకావున్నెండు లైసెన్సులుమాత్రమే పరిశీలించబడాల్సి ఉందనీ బ్రిటిష్ అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వం పంపిన సరికొత్త దరఖాస్తులు కూడా ఆమోదింపబడ్డాయనీ కొన్ని ఆయుధాలకు సంబంధించి కొన్ని ఇబ్బందులున్నందున వాటి విషయం మాత్రమే ఇంకా తేల్చబడలేదనీ అంటున్నారు.

అయితే పెట్టిన దరఖాస్తులను బట్టి చూస్తే ఆమోదింపబడిన ఆయుధాల దిగుమతి లైసెన్సులు చాలా తక్కువ అని భారత అధికార వర్గాలవారు ఈ వారంలో తెలిపి ఉన్నారు కూడా. దరఖాస్తులు పెట్టుకున్న సమయానికి గల పరిస్థితులనుబట్టి ఆ దరఖాస్తులో కోరిన ఆయుధాల ఆవశ్యకతలను వేరువేరుగా పరిశీలించి ఆమోదిస్తున్నట్లు బ్రిటిష్ వర్గాలవారు చెప్పారు. అట్లాంటాంకుల నిర్మాణానికి ఫిరంగుల నిర్మాణానికి పనికివచ్చే విడిభాగాలకు సంబంధించిన దరఖాస్తులన్నీ వేటినీ నిరోధించడం జరుగలేదని కూడా వారంటున్నారు

పాకిస్తాన్‌కు బ్రిటిష్ ప్రభుత్వము చాలా తక్కువ ఆయుధాలు అమ్మిందనీ కేవలం తుపాకులు, మందుగుండు సామగ్రి మాత్రమే బ్రిటన్ నుండి పాకిస్తాన్ కొన్నదనీ బ్రిటిష్ అధికారులు తెలిపారు

.....

పెట్రోలియం కెమికల్స్ పరిశ్రమలో స్థబ్దత

తొలగించాని ప్రొఫెసర్ హుమాయూన్ కబీరు

డెహ్రాడూన్, నవంబరు 14

జాతీయ ఆర్థిక పునరుజ్జీవనానికై పెట్రోకెమికల్ పరిశ్రమ అభివృద్ధికి గట్టి కృషి అవసరమని కేంద్ర ప్రభుత్వ పెట్రోలియము మరియు కెమికల్సు మంత్రి హుమాయూన్ కబీర్ పేర్కొన్నారు.

ఇచ్చటి ఇండియన్ పెట్రోలియం ఇన్‌స్టిట్యూట్ పోస్టు గ్రాజుయేట్ల సమావేశములో ప్రసంగిస్తూ పెట్రోకెమికల్ రంగములో ప్రస్తుతముగల స్థబ్దతను తొలగించాలని భారత దేశం లాంటి ఆహార కొరతగల దేశాలు ఈ పరిశ్రమవల్ల లాభము పొందగలవని శ్రీ కబీర్ అన్నారు. మారెను శుద్ధి చేయడము ఇతర ఇంధనాలకు భంగపరచడంలో పెట్రోలియము ఉత్పత్తుల వాడకంపై శిక్షణ పొందిన 18 మంది పోస్టు గ్రాజుయేట్లకు కబీర్ డిప్లొమాలు ప్రదానం చేశారు.

భారత వ్యాపారులు కొనదలచిన 37000 బేళ్ల ప్రత్తి

దిగుమతికి లైసెన్సులివ్వాలని భారత ప్రభుత్వానికి ఉగాండా వాణిజ్యమంత్రి జప్తి

కంపాలా, నవంబరు 4

ఉగాండాలో నిలువున్న ముప్పై లక్షల పౌనుల ఖరీదున్న ప్రత్తి గోదాములలో మూలుగుతున్నదనీ, దానిని దిగుమతి చేసుకొనుటకు భారతీయ వర్తకులకు అనుమతి లైసెన్సులివ్వమనీ భారత ప్రభుత్వాన్ని కోరామనీ కాని ఆ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదనీ అన్నారు.

81,000 బేళ్ళ ప్రత్తికి భారత వర్తకులు ఆర్డర్లు పంపారనీ కాని దానికి కావలసిన దిగుమతి లైసెన్సు మాత్రం భారత ప్రభుత్వం ఇవ్వలేకపోయిందనీ ఎన్ తే డే చెప్పారు. భారతదేశములో పేర్కొన్న విదేశీ మారక ద్రవ్యపు కొరత ఇందుకు కారణమని కూడా వీరు చెప్పారు. ఇందువల్ల తాము చాలా ఇబ్బందిపడుతున్నామనీ భారత వ్యాపారులు చేసుకొన్న ఒప్పందాలు అమలుజరిగేట్లు ప్రభుత్వం చూడాలనీ వీరన్నారు. సోమవారము ఇచ్చటికి రానున్న భారత వాణిజ్యశాఖమంత్రి శ్రీ సుబాయియిపాతో ఈవిషయాన్ని చర్చించుతామని అన్నారు.

ఆర్థిక స్వాతంత్ర్య సాధన ప్రధానం

ఆంధ్ర యువతీ మండలిలో డా॥ భగవంతం ప్రసంగం

హైదరాబాద్, నవంబరు 14

మన రాజకీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనడానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించుకోవాలని రక్షణ మంత్రాంగము శాస్త్రీయ వ్యవహారాల సలహాదారు డా॥ ఎస్. భగవంతం ఆంధ్ర యువతీమండలి ఆధ్వర్యములో జరిగిన బాలల దినోత్సవములో పేర్కొన్నారు.

మన దేశము విదేశ సహాయముపై ఆధారపడే తత్వాన్ని మానాలని అన్నిరంగాలలో స్వయము సమృద్ధతను సాధించడమే నేటి మన ప్రధాన లక్ష్యము కావాలని డా॥ భగవంతం అన్నారు.

మున్ముందు కొన్ని బాధ్యతలను నిర్వహించవలసి ఉన్న యువకులు ఇంజనీర్లు సైంటిస్టులు టెక్నాలజిస్టులుగా శిక్షణ పొందాలని వీరు సలహా ఇచ్చారు. చైనా-పాకిస్తాన్ దురాక్రమణ మనజాతిని జాగరూకతనుచేసి ఐక్యపరచినదని స్వార్థాన్ని వదులుకొని అంత జాతి అవసరాల నిమిత్తం పనికి కృషి చేయాలని అన్నారు.

వియత్‌కాంగ్ చేతిలో వెయ్యిమంది అమెరికా సైనికుల మరణం

హాంకాంగు, నవం 14

వెయ్యిమంది అమెరికా సైనికులున్న రెండు బెటాలియన్‌లను వియత్‌కాంగ్ వారు నాశనంచేసినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది. సైగాంకు ఉత్తరంగాఉన్న తాయ్‌నిన్ రాష్ట్రంలో జరిగిన యుద్ధంలో వీరు మరణించినట్లు కూడా ఈ వార్తాసంస్థ ప్రకటించింది.

27 టాంకులనుగాని, మోటారు శకటాలనుగాని నాశనం చేశారనీ, మందుగుండు సామగ్రి పెద్దయెత్తున వియత్‌కాంగ్‌లకు వశమైనదనీ ఈ వార్తాసంస్థ తెలిపింది.

వరంగల్లులో అఖిల భారత చేతిపరిశ్రమల సప్తాహం

వరంగల్, నవంబరు 14

అఖిల భారత పదునొకండవ చేతిపరిశ్రమల సప్తాహోత్సవ సందర్భాన వరంగల్ జిల్లా వృత్తి విద్యదార్థ సమావేశమొకటి మొగిలయ్య హాలునందు నగర మునిసిపాల్టీ చైర్మన్ అధ్యక్షతన జరుపబడెను.

వరంగల్ జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ వి. ధర్మారెడ్డి సమావేశమును ప్రారంభిస్తూ జాతీయ ఆర్థిక వ్యవస్థలో చేతిపరిశ్రమలపాత్రను విశదీకరించారు. వరంగల్ వాణిజ్యపరిశ్రమలఅసిస్టెంటు డైరెక్టరు శ్రీ శ్రీకృష్ణన్ ఈసప్తాహ సందర్భాన పరిశ్రమల శాఖామంత్రి పంపిన సందేశాన్ని సమావేశములో చెల్లడి చేశారు.

జిల్లా పరిశ్రమల యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ యన్. గోపాలరావు కంబళ్లు, ఇతడిసామానుల పరిశ్రమల చరిత్రమీద ఒక వ్యాసము చదివారు.

వరంగ ముసిసి పాలిటి టెయిర్మన్ శ్రీ సత్యనారాయణ చేతి పరిశ్రమలు అభివృద్ధిచేయు దృష్ట్యా వృత్తి విద్యదార్థు మంచి సంఘభావముతో మెలగాలని వ్యక్తపరిచారు.

[illegible]

నాగభూ[illegible] ఆధునిక సా[illegible] గా జరిపిం[illegible] ప్రభుత్వ [illegible] శక్తిదపహ[illegible] శక్తి[illegible] ఈ సమావే[illegible] ప్రతిదాన[illegible] తగు మా[illegible] టకు ప్రభుత్వప్ర[illegible] చెయ్యాలని సమావేశము[illegible] ప్రతిపాదిం[illegible] చేశా[illegible] ఇవ్వ[illegible] భాయ. యొక[illegible]

నేటి బాల రేపటి పౌ[illegible]

అందుచేతనే పిల్లలంతా కృషి చేయాలని ఉపన్యా[illegible]

కొత్తఢిల్లీ, నవంబరు 14

శిక్షణసంస్థలన్నిటిని ఒక ప్రభుత్వ బాధ్యతగానే యొంచి దేశములోని ప్రతిపాఠశాలలూ తీర్చిదిద్దుతూ స్థాపించాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అన్నారు.

బాలల దినోత్సవ సందర్భములో ఆలిండియా రేడియోలో సందేశమిస్తూ ఉపరాష్ట్రపతి పిల్లల యెడల నెహ్రూకున్న వాత్సల్యాన్ని ప్రేమనూ ఉగ్గడించారు. నేటి బాలలే రేపటిపౌరులనీ నేడు మనం నిర్వహిస్తున్న భారాన్ని రేపు వారుమోసి నడపవలసివుంటుందనే భావంతో నెహ్రూపిల్లలను అతనూ ప్రేమించేవారు అదుచేత మనము పిల్లలను శ్రద్ధగా పోషించి పెంచాలని ఉపరాష్ట్రపతి అన్నారు

.....

సూయజ్ గుండా వెళ్ళే రొడీషియా సరుకులు

స్వాధీనం చేసుకొంటామని అక్యూరబ్ రిపబ్లిక్ ప్రకటన

కైరో, నవంబరు 14

సూయజ్ కాలువ గుండా రొడీషియాకు వెళ్ళే సరుకులను సాధీనము చేసుకొంటామని అక్యూరబ్ రిపబ్లిక్ అధికారప్రతినిధులకు చెప్పినట్లు మధ్య ప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

రైలిం[illegible] ఇద్దరు [illegible] మ[illegible]

[illegible]

సాగాలిజాక్ మరో గూడ్సు కొనడమువల్ల ఇం[illegible] గాయపడి చని[illegible]లండి డ్రైవ[illegible] నాడు. ఈప్రమాదము గంటలకు జరిగింది.

.....

మహాబలి

పవిత్ర రామచం[illegible]

హైదరాబాద్

మహబూబ్ పూర్ చందర్‌జీ ఈ నెల 8 వ తేదీన 24 శారీఖుజరకు దెకరు. ఆయన ప్రభుత్వ పాఠశాలవద్ద ఉండు రామచంద మిషన్ కేంద్రము 5-1-15 గూడా ధర్మశాలా చేయబడును కొరకు సికింద్రాబాద్‌వద్ద ఈ సమావేశ మొకటి తీర్మానిస్తుంది.

అఖిల భారత విశ్వవిద్యాలయ

షేబిల్ చెన్నిస్ ;-

ఉస్మానియాకు ఛాంపియన్ షిప్

బొంబాయి, నవం 14

ఇక్కడ యూనివర్సిటీ స్టేడియంలో జరిగిన అఖిలభారత విశ్వవిద్యాలయ షేబిల్ చెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫయినల్సులో ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు విజయం పొందింది. దీనికి ఢిల్లీజట్టుపై 3-2 స్కోరుతో గెలుపు లభించింది.

పురుషుల సింగిల్సు మ్యాచ్ ఒకదానిలో ఉస్మానియా ఆగగాడు రాంధీర్ రెడ్డి ఏ. తేసుదాసు (ఢిల్లీ) ను 18-21,21-18, 21-14 స్కోరుతో ఓడించగా మరొక ఆటలో ఉస్మానియాకు చెందిన మోహనరావు బి. పూరీ (ఢిల్లీ)తో ఓడిపోయాడు స్కోరు; 19-21,18-21 కవర్స్ సింగిల్సు మ్యాచులు రెండింటిలోనూ ఉస్మానియా ఆటగాళ్ళు వరుసగా 21-4, 21-7, 21-16, 21-19 స్కోరులతో విజయం పొందారు.

డబుల్సు మ్యాచులో మాత్రం ఉస్మానియా ఆటగాళ్ళు పూరీ, తేసుదాసులతో ఓడిపోయారు. స్కోరు, 19-21, 21-18, 11-21.

వై. యం. సి. ఏ. కేరమ్స్ టోర్నమెంటు

హరినాథ్‌కు రెండు బిరుదాలు

హైదరాబాద్, నవం 14

ఇక్కడ ముగిసిన ప్రథమ వార్షిక వై. యం. సి. ఏ. కేరమ్స్ టోర్నమెంటులో సికింద్రాబాదు రైల్వే ఇనిస్టిట్యూటుకు చెందిన హరినాథ్ సింగిల్స్, డబుల్స్ బిరుదాలను కూడా సాధించాడు.

సింగిల్స్ ఫయినల్సులో హరినాథ్ రైల్వే ఇనిస్టిట్యూటుకే చెందినకనకారావును ఓడించాడు. డబుల్స్ ఫయినల్స్‌లో హరినాథ్, కనకారావులు అబ్దుల్లా, భాషాలపై విజయం పొందారు.

వై. యం. సి. ఏ. చెస్ ఛాంపియన్ షిప్

హైదరాబాద్, నవం 14

ఇక్కడ ముగిసిన వై. యం. సి. ఏ. చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో యం. పోచా 7న్నర పాయింట్లతో ప్రథమ స్థానం పొంది ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. మహమ్మద్ హుసేన్, ఏ.ఏ. అల్వీలు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు.

స్పోర్ట్సు జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. గణేశన్ అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులుఅందజేశారు-

---

జాతీయ బ్రిడ్జు ఛాంపియన్‌షిప్

శేఖ్‌దాసానీ, హెమనానీలకు లభ్యము

న్యూఢిల్లీ, నవంబర్ 14

సప్తమ జాతీయ బ్రిడ్జు ఛాంపియన్‌షిప్పు నేవనల్ మాస్టర్సు పోటీని సుప్రసిద్ధ ఆటగాళ్ళయిన బి. శేఖ్‌దాసానీ శే హెమనానీలు గెలుచుకున్నారు. వీరు ఈ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభ సంవత్సరం-1959-లోనే గెలుచుకోవడం జరిగింది. ఆ తరువాతి సంవత్సరంలో వారు రన్నర్స్‌అప్.

భారత-సోవియట్ 2 వ అథ్లెటిక్ పోటీ

ఇండియాకు విజయం

ఖిలాయ్, నవంబర్ 14

మనదేశంలో పర్యటిస్తున్న సోవియట్ (ఉజ్బెకిస్తాన్) అథ్లెట్ల జట్టుకూ, భారత అథ్లెట్లకూ మధ్య ఇక్కడ జరిగిన రెండవ పోటీలో కూడా భారత జట్టు విజయం పొందింది. భారత అథ్లెట్లకు 118 పాయింట్లు లభించగా ఉజ్బెకిస్తాన్ అథ్లెట్లకు 100 పాయింట్లు వచ్చాయి.

రష్యన్ ఫుట్‌బాల్ జట్టు గెలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 14

ఇక్కడ కార్పొరేషన్ స్టేడియంలో ఇండియా రష్యా ఫుట్‌బాలు జట్లకు మధ్యజరిగిన మ్యాచ్‌లో ఆతిథి జట్టుకు 2-1 స్కోరుతో విజయం చేకూరింది.

రష్యన్ ఫుట్‌బాల్ జట్టు ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తూ కొన్ని మ్యాచ్‌లు ఆడుతున్నది.

శ్రీకృష్ణ గోల్డుకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

హైద్రాబాదు స్పోంగ్ ఓటమి

పాట్నా, నవంబర్ 14

ఇక్కడ జరిగిన శ్రీకృష్ణ గోల్డు కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు సెమి ఫయినల్ మ్యాచ్‌లో కలకత్తాకు చెందిన మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టు హైదరాబాద్ స్పోర్టింగ్ క్లబ్‌జట్టును 2-0 స్కోరుతో ఓడించింది.

గ్యాస్ హోపర్స్ ఫయినల్స్ ప్రవేశం

లోగడ జరిగిన సెమీ ఫయినలు మ్యాచులో హైదరాబాద్‌కు చెందిన గ్యాస్ హోపర్స్‌జట్టు దినపూర్‌కు చెందిన తూర్పు రైల్వే డివిజనల్ స్పోర్ట్సు అసోసియేషన్ జట్టును ఒకే ఒక గోలుతో ఓడించి ఫయినల్సుకు చేరుకున్నది. బాట్‌సైడ్ లెఫ్టు హాఫ్‌స్మి ఆట ఉత్తరార్ధంలో ఈగోలు సాధించాడు.

ఆసియన్ బాస్కెట్ బాల్

భారత జట్టు సభ్యులు

బొంబాయి, నవంబర్ 14

కౌలాలంపూర్‌లో ఈనెల28నుంచి డిసెంబర్ 11 వరకు జరుగనున్న మూడవ ఆసియన్ బాస్కెటుబాలు ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొననున్న భారత జట్టుకు సర్వీసెస్‌కు చెందిన కుషిరామ్ నాయకత్వం వహిస్తాడు. భారత జట్టులో ఇంకా ఈక్రింద పేర్కొన్న ఆటగాళ్ళు పాల్గొంటారు.

గుర్దయాల్ సింగ్, మొహిందర్ సింగ్ (సర్వీసెస్) ఆర్జల్ ఖాన్ (మహారాష్ట్ర) గుర్దాస్ రామ్ (పంజాబు) మన్ మోహన్ సింగ్ (పంజాబ్) నాసిబ్ సింగ్ (ఢిల్లీ) రౌటాయ్ (ఒరిస్సా) తో గేందర్ తోగి (పంజాబు) ముఖర్జి (పశ్చిమబెంగాలు) ఇస్మెలో ఫిగురెడో (మహారాష్ట్ర), మోహన్ రాజ్ (కేరళ)

శ్రీ కె. సి. పలివాలు జట్టు మేనేజరుగా వ్యవహరిస్తారు. భారత జట్టు నవంబరు 24వ తేదీన కలకత్తానుంచి బయలుదేరివెళ్ళుతుంది.

పెంటాంగ్యులర్ ఫుటుబాల్ టోర్నమెంటు

జనవరి 9న నగరంలో ప్రారంభం

హైదరాబాదు నవం 14

అయిదవ వార్షిక పెంటాంగ్యులర్ ఫుట్‌బాలు టోర్నమెంటు ఇక్కడ జనవరి 9వ తేదీన ప్రారంభమవుతుంది. లీగ్ పద్ధతిలో జరిగే ఈ టోర్నమెంటులో మద్రాసు, మైసూరు, కేరళం ఆంధ్రప్రదేశ్, సింహళం జట్లు పాల్గొంటాయి.

నల్గొండలో మలేరియా నిర్మూలన, కుటుంబ నియంత్రణ కార్యక్రమము

నల్గొండ, నవం 14

ఆరోగ్య పురపాలక శాఖా ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కె.వి. లాల్ ఇచ్చట జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరుపుతూ గత ఆదివారం ఇచ్చట కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని కూడా పునరుద్ధరణ చేశారు.

జాతీయ మలేరియా నిర్మూలన సిబ్బంది అతిజాగరూకతతో మెలగుతూ మలేరియా చిహ్నాలు ఎచ్చట అగుపడిన అచ్చట అడుగడుగట నిర్మూలనము చెయ్యాలని శ్రీ లాల్ ప్రబోధించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ మూర్తి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆరోగ్యశాఖాధికారి శ్రీ గులాం అహ్మద్ ప్రేక్షకులనాహ్వానించగా డా॥లక్ష్మణాచార్యులు, డా॥ తిమ్మాజీ రావు ప్రసంగించారు.

శాసనమండలి సభ్యుడు సి. హెచ్. శంకరరావు కుటుంబ నియంత్రణను గూర్చి ముచ్చటిస్తూ మన దేశములో ఏ వ్యక్తికేగాని ఒకరికంటే ఎక్కువ భార్యలుండకుండా ప్రభుత్వము తగు చర్య తీసుకోవాలని వ్యక్తపరిచారు.

అధికోత్పత్తికి చిన్న తరహా నీటి వనరులు

పెద్దపెద్ద ప్రాజెక్టులు. మధ్యతరగతి నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించడంకంటె చిన్నతరహా నీటి వనరులను కల్పించడం శీఘ్రంగాను, తక్కువ ఖర్చుతోను జరిగే పని! స్థానికముగా లభించే వస్తువుదాయముతోను, మానవ శక్తితోను వీటిని పూర్తి చేయవచ్చును, వీటిని నిర్మించడానికి ఒక్కొక్క పనికి సాధారణముగా 10 లక్షల రూపాయలకు మించి ఖర్చు కాదు. ఇటీవల 15 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ప్రాజెక్టులను కూడా చిన్న తరహా ప్రాజెక్టులని వ్యవహరించడం జరుగుతూంది.

చిన్నతరహా నీటి వనరుల ప్రాముఖ్యాన్ని గురించి ప్రస్తావించుతూ మనదేశములో నీటి పారుదల సౌకర్యముద్వారా సాగుక్రింద వున్న భూమిలో నూటికి 50పంతులు చిన్నతరహా నీటి వనరుల ద్వారానే సాగుచేయబడుతున్నాయని 1903 లో ఇండియన్ ఇరిగేషన్ కమిషను వారు అంచనా వేశారు

1943లో అధికోత్పత్తి ప్రణాళికక్రింద చిన్నతరహా నీటి వనరుల నిర్మాణాన్ని ప్రోత్సహించి, ప్రభుత్వము దీనికై ధన సహాయము చేయడం ప్రారంభించింది. మొదటి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించినప్పుడు ఈ పథకం యావద్భారత దేశానికి వర్తింపజేయబడింది.

తక్కువ వ్యవధిలో ఎక్కువగా పంటలను పండించడములో చిన్నతరహా నీటి వనరుల ప్రాధాన్యం ఇటీవల మరింత ఎక్కువగా గుర్తింపబడింది. రెండవ ప్రణాళిక ప్రారంభమైనప్పటినుంచి సమాజ వికాస మంత్రిత్వ శాఖవారుకూడా చిన్నతరహా నీటి వనరుల పథకాలకు సొమ్ము కేటాయించడం మొదలు పెట్టారు-మూడవ ప్రణాళిక నుండి కొన్నిరాష్ట్రాలలో భూమి తనఖా బ్యాంకులు నూతులు త్రవ్వడానికి, నీటినితోడే యంత్రాలను నెలకొల్పటానికి పరపతి సౌకర్యాలను కలుగజేసూన్నాయి-

మొదటి ప్రణాళిక ప్రారంభములో మనదేశములో నీటి పారుదల సౌకర్యంవున్న 560 లక్షల ఎకరాలలో 360 లక్షల ఎకరాలు చిన్నతరహా నీటి వనరుల క్రింద సాగుఅవుతూన్నవే. మూడవ ప్రణాళిక ఆఖరుకు కొత్తగా 4,50,000 బావులను త్రవ్వుతారు; 60,000 పాత బావులను బాగు చేస్తారు; 100000 బావులను లోతు చేస్తారు- 1,60,000 నీటిని తోడే యంత్రాలు నెలకొల్పబడతాయి; 65,000 పెర్షియన చక్రాలు మోటలు పనిచేస్తాయి. 415 ఆర్టీసియన్ గొట్టపుబావులు నిర్మించబడతాయి; 80,000 చెరువులు బాగు చేయబడి ఎక్కువ నీటిని నిలువ చేయడానికి లోతు చేయబడతాయి. ప్రస్తుతంవున్న నూతులను లోతు చేయడంవలన పాడైపోయిన చెరువులను బాగుచేయడం వలన తక్కువ ఖర్చుతో వెంటనే ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చును.

చిన్నతరహా నీటి వనరులకై ఎక్కువగా నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం ఎంత ముఖ్యమో, ఇప్పుడు పని చేస్తూన్నవాటిని సరియైన పద్ధతిలో, సమర్థతతో నిర్వహించడం కూడా అంత ముఖ్యమైనదే. దీనికి ఆయా బ్లాకులలోని అధికారులు తరచు నీటిని పరీక్షించుతారు; అవి సరిగా పనిచేయక పోవడంకాని, ఉపయోగంలో లేకపోవడంకాని జరిగినట్లయితే వెంటనే వాటిని సరిచేయడానికి తగినచర్యలు తీసుకొనబడతాయి.

నీటినితోడే యంత్రాలను, ఇతర సామగ్రిని సరియైన స్థితిలో వుంచడానికి, పాడైపోయినవాటిని బాగుచేయడానికి సమీపములో తగిన ఏర్పాట్లు చేయబడినాయి.

విడిభాగాలను, ఇతర సామగ్రిని నిలువచేసే డిపోలుకూడా ఏర్పాటు చేయబడుతూన్నాయి. ఇవి మరింత సమర్థతతో పని చేయడానికి బ్లాకు సిబ్బంది సంచారక శకటాలను సిద్ధముగా వుంచవచ్చును. ఈ వనరులు మరింత సమర్థతతో పని చేయడానికి పంచాయతీలు కూడా తోడ్పడవచ్చును.

అవసరాలకు తగినంత నీటిని పరఫరా చేయడం కష్టమే అయినా ప్రస్తుతం లభిస్తూన్న నీటి వనరులను సరియైన పద్ధతిలో ఉపయోగించుకొనడంకూడా ముఖ్యమైనదే. దీనికి రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానం అవసరం. రైతులకు నీటి ఉపయోగం విషయములో అవలంబించవలసిన పద్ధతులను సులభముగా తెలియజేయడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకొంటూంది.

గొర్రెలు, మేకపిల్లల సంరక్షణ

పుట్టిన మూడు నెలల వరకూ గొర్రెపిల్లలను, మేక పిల్లలను వాటి ఆవరణలోనే వుంచడం మంచిది. పుట్టినతరువాత ఒక నెల వరకూ వీటి జీర్ణకోశము అతి సున్నితముగావుండి గడ్డి మొదలైన వాటిని జీర్ణము చేసుకొనడం కష్టమౌతుంది. ఈకాలములో ఇవి పెరుగుటకు తల్లిపాలనే ఉపయోగించుకొంటాయి. ఈ సమయములో మందతో పాటు వీటిని కూడా మేతకు తోలినట్లయితే అవి త్రాగిన పాలశక్తి అంతా ఈవిధముగా తిరగడానికే వ్యర్థమైపోతుంది. వాటిని ఆవరణలో వుంచినట్లయితే, ఈశక్తి అవి పెరుగుటకు బాగా ఉపయోగిస్తుంది.

మేక పిల్లలకు, గొర్రె పిల్లలకు ఒకమాసం వయస్సు వచ్చిన తరువాత ఘనపదార్థాలు ఆహారముగా కావాలి. ఆ సమయములో వాటికి యవధాన్యాన్ని కాని, పచ్చి బెర్సీమ్ రొట్టను గాని, వేపరొట్టనుగాని నమిలి తినడానికివ్వాలి. రెండవ మాసములో వాటికి రోజుకు 3 ఔన్సులవంతున పుష్టికరమైన ఆహారపు మిశ్రమాన్నివ్వాలి, ఈ మిశ్రమములో 50 శాతం సెనగ పిండి, 25శాతం వేరుసెనగపిండి, 25శాతం గోధుమతవుడు వుండాలి. మూడవ మాసములో ఈ మిశ్రమాన్ని రోజుకు 4 ఔన్సుల వంతున ఇవ్వవచ్చును. ఆతరువాత దీనిని క్రమముగా ఎక్కువచేస్తూ ఇవ్వవచ్చును. ఈమిశ్రమములో నూటికి 1 పాలు ఉప్పు కలుపవచ్చును.

ఎల్లవేళలా త్రాగడానికి స్వచ్ఛమైన మంచినీరు వాటికి అందుబాటులో వుంచాలి. మొదటి నెలలో వీటికి రాత్రివేళల విశ్రాంతి తీసుకొనడానికి వీలుగా ఎండుగడ్డితో పక్క ఏర్పాటు చేయాలి. పగటి వేళల ధారాళముగా గాలి, సూర్యరశ్మి లభించే ఆవరణ బయటి ప్రదేశములో వాటిని తిరగనివ్వాలి.

పోలీధీన్ సంచులలో ఆపిల్ పళ్ళను నిలువ

పోలీధీన్ సంచులలో ఆపిల్ పళ్ళను నిలువ చేయడంవలన వాటి బరువు తగ్గకపోవడమే కాక చాలా రోజులవరకూ తాజాగా వుంటాయని న్యూసౌత్‌వేల్స్‌లో జరిపిన పరిశోధనలద్వారా కనుగొనబడిందికాని ఈపద్ధతివలన ఆపిల్ పళ్ళపై మచ్చలు ఎక్కువగా కనిపించాయి. అయితే తక్కువగా (3.6 శాతం వరకూ) ప్రాణ వాయువు, ఎక్కువగా (6.7శాతంవరకూ) కర్బన ద్వి ఆమ్లజనిదముపుండేటు ఈసంచులను ప్యాక్ చేసినట్లయితే ఆపిల్ పళ్లు బడువును, రంగును కోల్పోకుండా తాజాస్థితిలో వున్నాయి. ఆపిల్ పళ్ళను ఏథోక్సీక్విన్‌నుతో గాని డైఫిలామినుతో గాని సంస్కరించినట్లయితే పైభాగమున మచ్చలురాకుండా అరికట్టవచ్చునని తేలింది. ఈపద్ధతిని ప్యాకు చేసేటప్పుడు ఉష్ణోగ్రత తక్కువగా వున్నప్పుడు పాడైపోని ఆపిల్ రకాలనే ఎన్నుకోవాలి. (ఐ.సి.ఎ.ఆర్)

టాంజానియాలోని బ్రిటిష్ దౌత్య కార్యాలయంపై విద్యార్థుల దాడి

దారెస్సలాం, నవంబరు 14

రొడీషియా సంఘటనలకు తమ నిరసనను తెలుపుటకు 800 మంది విద్యార్థులు బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. సైనికులు వచ్చి చెదరగొట్టేలోగానే విద్యార్థులు బ్రిటిష్ పతాకాన్ని చించివేశారు; భవన కిటికీల దర్వాజాలతలుపులను నాశనం చేశారు.

60 మంది ప్రదర్శకులను పోలీసులు అరెస్టు చేశారు

టాంజానియా అధ్యక్షులు ప్రదర్శకుల వైఖరిని విరసించారు; జరిగిన దుర్ఘటనలకు పశ్చాత్తాపాన్ని తెలుపుతూ, బ్రిటిష్ హైకమిషనర్‌కు పత్రం పంపారు.

రొడీషియా సాయుధ పోరాటానికి మనుషులనూ, సంపత్తినీ పంపమని ఆఫ్రికా ఐక్యతా సంస్థ శాఖ అన్ని ఆఫ్రికా స్వతంత్ర దేశాలకు విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అసిస్టెంట్ కంప్ట్రోలర్ గవర్నమెంటు హౌసు డిపార్టుమెంటు కార్యాలయం, నాంపల్లి, హైదరాబాద్-ఆం.ప్ర

టెండర్ నోటీసు

జనవరినుండి డిసెంబర్ 1966 వరకు గవర్నమెంట్ హౌసు డిపార్టుమెంటుకు యీ దిగువ సరుకులు సప్లయికొరకై యీ కార్యాలయము సంతకముదారునివద్ద 26-11-65 మధ్యాహ్నము 5 గంటలవరకు సీల్డుటెండర్లు తీసుకొనబడును. టెండర్లు 27-11-65 మధ్యాహ్నము 12-00 గంటలకు విప్పు సమయమున జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటు, హైదరాబాదులో టెండర్లుగాని కలిసినవారుగాని అచ్చట హాజరుకావచ్చును.

1. ఎండు పండ్లు, 2. కోళ్లు మరియు గుడ్లు, 3. పాడివస్తువులు, 4. తీపి మరియు కార తిండి పదార్థములు, 5 సోడా లేమన్, జీలకర్ర మరియు ఐస్, 6. మాంసము, 7. పచ్చిచేపలు, 8. కాట్లెబొగ్గు, స్టీమ్‌కోల్ మరియు కట్టెలు, 9. కోళ్ళరేలు, 10. కిరాణ వస్తువులు. 11. స్వచ్ఛమైన వెన్న మరియు నెయ్యి, 12. పచ్చిపండ్లు, 13. కాయగూరలు, 14. పెట్రోలు, మాన మరియు డీజెల్ నూనె, 15. పాడి ఉత్పత్తులు, 16. ఫర్నిచరు మరియు హార్డ్‌వేరు అడ్డెకివ్వటము 17. దుస్తులు కుట్టుట, 18. రంగులు, వార్నిషులు, 19. ఇనుప సామానులు మరియు 20. అయిలుమ్యాన్ స్టోర్స్.

16-11-65 నుండి 26-11-65వరకు కార్యాలయము పనిచేయు సమయములో టెండరుఫారములు దిగువ సంతకముదారునివద్ద రూ. 4-00 రుసుము చెల్లించినమీదట ఇవ్వబడును.

మీర్ ముజఫర్ సుల్తాన్
అసిస్టెంట్ కంప్ట్రోలర్
గవర్నమెంట్ హౌసు డిపార్టుమెంటు
హైదరాబాదు.

మన వ్యవసాయదారుల్ని చూచి మనం గర్విస్తున్నాం. వారి చేతులే మనకు పంటలను తెస్తున్నాయి. మన సరిహద్దు ప్రాంతాలను కాపాడుతూ, పోరాడుతున్న యోధులకు ఆహారాన్ని తెస్తున్నాయి. యంత్రాల వెనుక పనిచేస్తున్న పనివారలకు ఆహారాన్ని తెస్తున్నాయి. ఇంకా అధికమైన ఆహారాన్ని తెస్తున్నాయి. మనం ఈవిధంగానే స్వయం శక్తిపై ఆధారపడి ఉండవచ్చును. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడానికి తక్కువ ఖర్చుపెడితే, రక్షణ కార్యాభివృద్ధికి ఎక్కువ ఉంటుందని, మన వ్యవసాయదారులకు తెలుసు. అవును. మన వ్యవసాయదారులు దేశానికి సేవచేస్తున్నారు. మీరు చేస్తున్నారా?

భారతదేశం ఒక్కటే
భారత జాతి ఒక్కటే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆటవిక శాఖ

వేలం ప్రకటన 1965

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునదేమనగా కరీంనగర్ తూర్పు డివిజనులోని ప్రభుత్వపు అడవిలో గాలికివడిన చెట్లుయొక్క చేకు మరియితర కుములుల కలప మరియు మహాదేవపూరు రేంజిలో జప్తుచేయబడిన చేకు మరియితర కుములుల కలప ది. 20-11-1965 సాయంత్రము 2 గంటల నుండి మహాదేవపూరులో వేలం వేయబడును. వేలం ఆరోజున పూర్తిగాని యెడల మరునటి రోజునకూడ జరుపబడును.

పూర్తి వివరములు తెలుసుకొన కోరినవారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ కరీంనగర్ తూర్పు డివిజన్, పోస్టు హనుమకొండ, వరంగల్ గారివద్దనుండి పొందవచ్చును.

సం॥ ఎ. వి. ఆర్, జి. కృష్ణమూర్తి
డివిజనల్ ఆటవిక శాఖాధికారి,
కరీంనగర్ తూర్పు.

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రెడ్ చేసిన టైరు 56,394 మైళ్ళు వచ్చింది ఇంకా పనిచేస్తుంది*



టైర్ల రికార్డు

మొట్ట మొదట కొత్తటైరు-	36,987 మైళ్ళు
తొలిసారి టివియస్ రిట్రెడ్-	41,073 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రెడ్	15,321 మైళ్ళు. మొత్తం 10,000 మైళ్ళుకూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రెడ్ మీదున్నది. మరొకసారి కూడా రిట్రెడ్ చేయవచ్చు. టివియస్ రిట్రెడ్‌లలో అటువంటి అసాధారణమైన మన్నిక సాధ్యం. శాస్త్రీయంగా, శ్రద్ధగా, జాగరూకతతో రిట్రెడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఆచరించే చేసేది:

1. పైభాగపు తుప్పరకరది, గాలి పింపుట, మెకుటు, రాళ్ళు మొదలగు బాహ్య పదార్థాలను తొలగించి, లోపల పెట్టిన్న భాగాలను జాగ్రత్తగా రిపేరుచేసి, మేలిరకం రిట్రెడింగ్‌కి సిద్ధం చేస్తాము. 2. అవసరమైనచోట కొత్త ట్రెడ్‌ను చేర్చి శేపింగులను దృఢపరుస్తాము. 3. రిట్రెడింగుకు ఉపయోగించే మిక్కిలి దళసరి నాపెర్‌దాక్ రబ్బరులోని జిగురును తొలగించడానికి, ఎయిర్ కండిషన్డ్ గదులలో భద్రపరచి ఉంచిన రబ్బరు అది.

టివియస్ రిట్రెడ్ పైరు మొత్తముమీద దాదాపు మైళ్ళు వస్తుంది: మీరు చెల్లించే ఒక్కొక్క రూపాయికి మీకు ఎక్కువ మైళ్ళు గిట్టుబడి.

TVS టివియస్ – ఇండియాలో రిట్రెడ్ చేసే వంద్లలోకల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
(టివియస్ సంస్థ)
హ్యాబిటేటు: పుదుక్కోట్టై—మద్రాసు—కోయంబత్తూరు
బెంగళూరు—మదురై—సేలం—శ్రీకాకుళం—విజయవాడ
గమనిక: ఇది ప్రమాణం చాదరకంలో దున్న టైరు చిత్రము.
రిక్వాయిలు మా మద్రాసు ఆఫీసులో మాడవచ్చు.
JWT/TVS/3/1000

నేటినుండి 18 వరకు
ప్రతిరోజు ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:

వీరఖడ్గ రహస్యం

తా: ఆనంద్, రాజనాల పండరీబాయి, దేవిక.

కమల్ - చార్‌ఘాట్, హైదరాబాద్

3వ వారం

ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్

(టెక్నికలర్ - ఫాన్‌స్కోపీ)
(O. S. S 117)
(వయోజనులకు మాత్రమే)

తా: టైర్ ఎంబెలి, కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోవెన్.

నౌరంగ్ - హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

6వ సంయుక్త వారం
శంకర్ మూవీస్:

లుటేరా

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: హర్బన్స్
సంగీతం:
లక్ష్మీకాంత్ ప్యారేలాల్

తా: పృథ్వీరాజ్, దారాసింగ్, నిమి, పాలెన్, మారుతి, కాంచన్, జీవన్.

ప్రభాత్ హైదరాబాద్ కృష్ణ గుల్జార్‌హౌజ్ హైదరాబాద్

నటరాజ్ - సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30

సికింద్రాబాద్ నటరాజ్‌లో 4రోజులు మాత్రమే

4వ సంయుక్త వారం

అశోక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు
మోహన్ - నిజామాబాద్

18వ వారం

దీపక్ - హైదరాబాద్
ఆటలు: 2-00, 5-30, 9-00

రొడీషియాకు సమితి సేన

భద్రతా సంఘంలో
ఆఫ్రికా రాజ్యాల
ప్రతిపాదన

ప్రపంచమంతా బ్రిటిష్ చర్యలను బలపరచాలంటూ బ్రిటన్ తీర్మానం కూడా

న్యూయార్క్, నవం 14

రొడీషియాలో శ్వేతజాతి అక్రమ విప్లవాన్ని అణచివేయడానికి ఐక్య రాజ్య సమితి సేనాదళం ఒకటి పంపబడాలని ఆఫ్రికా రాజ్యాలు నేడు భద్రతా సంఘానికి లాంఛన ప్రాయంగా ఒక ప్రతిపాదనను అందజేశాయి. ఈ తీర్మానాన్ని భద్రతా సంఘంలో ఇవరీకోస్టు ప్రతినిధి ఎం. ఆర్యన్ ఉపర్ ప్రతిపాదించాడు. భద్రతా సంఘంలోని ఆఫ్రికా సభ్య దేశం ఐవరీకోస్టు ఒక్కటే మొత్తం సమితిలో 88 ఆఫ్రికా రాజ్యాలు ఉన్నాయి.

రొడీషియా విప్లవాన్ని అణచేందుకు బ్రిటన్ తీసుకున్న ఆర్థిక రాజకీయ ఆంక్షలన్నింటినీ బలపరిచి బ్రిటిష్ ప్రభుత్వానికి పూర్తి మద్దతునివ్వాల్సిందిగా ప్రపంచ రాజ్యాలన్నింటినీ భద్రతా సంఘం కోరాలని బ్రిటిష్ ప్రతినిధి మైకేల్ స్టీవర్టు మరో తీర్మానాన్ని నేడు భద్రతా సంఘంలో ప్రతిపాదించాడు.

ఖమ్మం జిల్లా స్వతంత్ర పార్టీ రద్దు?

అధ్యక్షుడు, అనుయాయులు
కాంగ్రెసులో చేర నిర్ణయం

హైదరాబాదు, నవం 14

ఖమ్మం జిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గోగినేని సత్యనారాయణరావు, ఆయన అనుయాయులు స్వతంత్ర పార్టీకి రాజీనామానిచ్చి కాంగ్రెసు సభ్యత్వానికై దరఖాస్తులు పెట్టుకున్నారు. వీరు 10 వ తేదీన సమావేశమై స్వతంత్ర పార్టీకి కాంగ్రెసుకు అదర్శాలలో పెద్ద వ్యత్యాసం కనిపించకపోవడం వల్ల కాంగ్రెసులోనే చేరాలని నిర్ణయం గైకొన్నారు. వీరి నిర్ణయాన్ని పి. సి. సి. కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి అభినందిస్తూ శ్రీ సత్యనారాయణరావు, ఆయన అనుయాయులను కాంగ్రెసులో చేరమ్మని ఆహ్వానిస్తూ ప్రకటించారు.

నేటినుండి 18 వరకు
ప్రతిరోజు మ॥ 12-00 గం॥
ప్రత్యేక ఆట

వి. వి. ఎమ్స్:

భూకైలాస్

తా॥ ఎన్.టి.రామారావు, నాగేశ్వరరావు, జమున, రాజశ్రీ, ఎస్ వి. రంగారావు, నాగభూషణం.

ఆషా టాకీస్
శాలిబండ, హైదరాబాద్

నేడే చూడండి
శాస్త్రమైన సంగీత బాణీలతో
విసో దాన్నిచ్చే చిత్రం.
శ్రీ పిక్చర్స్:

సహేలి

తా॥ ప్రదీప్‌కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సులోచనాఛటర్జీ, బాబ్లు.
దర్శకత్వం:
అర్జున్ హింగోరని
సంగీతం:
కళ్యాణ్‌జీ ఆనందజీ

రాయల్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
మరియు స్టార్ - బోరంగాబాద్
- లాస్ పిక్చర్స్ రిలీజ్.

గోలకొండ గ్రంథాలయము నుండి

సమగ్రఆంధ్రసాహిత్యం మలి రాయల యుగం

రచన; ఆరుద్ర (ఏడవ సంపుటం)

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు సికిందరాబాద్.

ఆంధ్రసాహిత్యానికి స్వర్ణ యుగమని చెప్పబోతగినది మలి రాయల యుగం. కవి పండిత పోషకుడూ, స్వయంగా కవి అయిన రాయలభువన విజయంలో నిలిచిన అష్ట దిగ్గజాలు 'దేశ భాషలందు తెలుగులెస్స' అనే రాయలవడిని దిగంతరములందు వ్యాపింపజేశారు. సాహిత్య దృష్ట్యా ప్రాతః స్మరణ చేయదగిన అష్ట దిగ్గజాలు సాహిత్య చరిత్ర దృష్ట్యా నిరంతర స్మరణీయులయ్యారు. ఏసాహిత్య చరిత్రకారుడూ ఏకాభిప్రాయానికి రాని విషయమైంది అష్ట దిగ్గజాలు ఎవరెవరనేది. ఆరుద్రగారు పూర్వవిమర్శకుల అభిప్రాయములన్నీ ఒక పట్టిక యిచ్చారు. అయ్యలరాజు దిక్కున నూతం పుత్తేటి రామభద్ర గజాన్ని నిలబెట్టారు. రాయలచంత వచ్చేసరికి వివిధ వివాదాంశాలూ వివులుగూ చర్చించటంలో రాయలు దుర్గి రీతుల్లో తెల్పుయి పేజీలు ఆక్రమించి తెనాలి రామకృష్ణునికి యీ యుగములో స్థానం లేకుండా చేశాడు.

ఈ సంపుటానికి వీరికరాస్తూ దివాకర్ల వారిలా అన్నారు. 'సంపుటముల సంఖ్యను దృష్టిలో నుంచుకొని చెప్పవలసిన విషయములను చెప్పగానే సమగ్రతకు భంగము వాటిల్లును' పిడపర్తి కవులు. కాళ్ళపాక కవులు అని ఎనిమిది పేజీలలోముగించవలసి వచ్చినది గ్రంథాంతమున 'ఇతర కవుల' ని పదముగ్గురు కవులను గురించి చెప్పవలసి వచ్చినది. ఆరుద్రగారు అష్టదిగ్గజాలలో ఒకడని భావించిన పుత్తేటి రామభద్రుడుకూడ ఇతరకవులలో చేరవలసి వచ్చినది. రాగల సంపుటాలలో యీ అసమగ్రతను నివారించిన బాగుంటుంది. సంపుటాల సంఖ్య అందుకు కేటాయించబడిన పేజీలనుబట్టి ప్రతి కవి గురించి అరపేజీ రాసి ముగించటం ఆరుద్రగారి అభిమతమేకాదు అలా అని ఈ యితర కవులను పరిచయించిన సమగ్రతకు స్థానమేది?

రాయలతరువాత ఈ సంపుటంలో రసవంతంగా నడిచిన కథనం ముక్కు తిమ్మన్న గాథది. మన కావ్యాలు మొదటినుంచి చివరి వరకు చదివే అలవాటు తక్కువ. మనుచరిత్రతో ప్రవరాఖ్యుడు వరూధినిని పడిపించి వెళ్ళగానే రసహృదయులు పుస్తకము మూసేస్తారు. కావలనిస్తే మళ్ళీ ఆఆశ్వాసాలే చదువుతారు. కాని మనుచరిత్రలో తరువాతకూడా రసాలు న్నాయి. అలాగే పారిజాతాపహరణముకూడా సశ్వాసనయము అయిపోగానే కావ్యపఠనము ఆగిపోతుంది. మొదటి ఆశ్వాసము కాక 'పారిజాతాపహరణములో ఇంకో నాలుగాశ్వాసాలూ,మరో 872గద్యపద్యాలూ ఉన్నాయి. అయితే అవి మొదటి ఆశ్వాసములోని 140 గద్య పద్యాల లోని శిల్పానికి వేలు విడిచిన బంధువుల్లాగ కనబడతాయి' అన్నారు ఆరుద్రగారు. అందుకే పారిజాతాపహరణము బాగున్నదంటే మొదటి ఆశ్వాసము అని మాత్రమే పెద్దలు కావ్య ప్రయోజనానికి 'కావ్యం యశసే అర్థకృతే' అటూ నిర్వచనం ఇచ్చారు. కాని ఈ కావ్యానికి ప్రయోజనము రాయలు కోపము పోయి దేవేరిని తిరిగి కలవటము మాత్రమే. "పలిన వారికి ఈజన్మలోనే కాదు. కృష్ణావతారములోనూ ముద్దుభార్య మెత్తని కాలి తాపులు తప్పలేదు. ఆ జన్మలో నొచ్చుకోలేదే, ఈజన్మలో ఎందుకిలా ప్రవర్తిస్తున్నారోమరి?" అనిరాయల్ని చివాట్లు పెట్టి ఆయన్ని కృష్ణుడి అవతారముగా ఉట్టిగేసి ప్రయోజనము నెరవేర్చుకోవటము ప్రథమ శ్వాసంలోనే ముగిసింది. తరువాత కథనము కూడా కుంటుగానే నడిచింది.

ఈయుగములో ఇంకా ముఖ్యంగా చెప్పుకోవలసిన వారిలో పెద్దన, ధూర్జటి, రాధా మాధవకవి. రాధా మాధవం అనే గ్రంథము రచించి రాధా మాధవ కవిగా స్థిరపడిన యీయన పేరు చింతలపూడి ఎల్లన్న. ఇంతవరకు చాగంటివారు మడికి అనంతయ్య గారిదని అభిప్రాయ పడిన విష్ణు మాయా నాటకము రాధామాధవ కవి రచించిన దేనని నిరూపించారు. ఈ పరిశోధనకు పునాది వేసింది. రెంటిలోనూ ఒకేరకమైన భావాలతో నిండిన కొన్ని పద్యాలు. సాధారణముగా కావ్యలు రెండు మూడు గ్రంథాలు వ్రాసినప్పుడు తొలి రచనలలోని పద్యాల భావాలను అనంతర గ్రంథాలలో పొందుపరుస్తారుఅనిఆరుద్రగారిఅభిప్రాయము.

పద గుంఠనములో ప్రసిద్ధిగన్న రామకృష్ణుని కవితా విలాసం కోసం, రామలింగకవిగా ప్రచారములో ఉన్న కట్టుకథల నిరూపణతోనూ నిండి ఉండే ఎనిమిదవ సంపుటము కోసము ఎదురు చూద్దాం.

సాహిత్యోపన్యాసములు-5-

రచయిత డా. దివాకర్ల వెంకటావధాని

ప్రచురణ: ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ-తిలక్ రోడ్డు- హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్) పుటలు 88 మూల్యం రు. 1-50 పైసలు.

నన్నెచోడునికుమార సంభవములోని భాషాప్రయోగ విశేషములు ఈ గ్రంథమున పొందుపరుపబడినవి. భాష మార్పు చెందుస్వభావముగలది. శాసనములలో ఒకనాడువాడబడినపదములు ఈనాడు వ్యవహారమునలేవు అట్లే నన్నయభట్టారకుడు ప్రయోగించిన రూపములు కొన్ని వ్యవహారమునుంచి తొలగిపోయినవి నన్నెచోడుని ప్రయోగములును నేడు వాడుకలోలేవు.

నన్నెచోడుని కుమారసంభవ కావ్యమును పఠింపగోరువారు కవి అభిప్రాయమును తెలిసి కొనుటకు ఈ గ్రంథము గచ్చద్వ్యాఖ్యానముగా పని చేయును. వ్యాకరణ విశేషములనుపరిశీలింప కుతూహలపడువారు గూడ, ఈ గ్రంథమును అవశ్యము చదువవలసియుండును.

ఇది ప్రత్యేకముగా ఒక వర్గమునకు చెందిన పాఠకులకే ఉపయుక్తమగును. భాషా చరిత్ర విమర్శకులు ముఖ్యముగా ఈ గ్రంథమును పఠింపదగును. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారి భాషాసేవయు శ్రీ దివాకర్ల వెంకటావధానిగారి పరిశోధనా పటిమయు ఈ గ్రంథ ప్రచురణ వలన వానికెక్కగలవు.

ఆంధ్రదేశ్య హాస్యకథా (సంస్కృతము)

రచన శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి

ప్రకాశకులు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి. పేజీలు 66 వెల 0-75 పైసలు.

ఈ గ్రంథమున 26 కథలు తెనాలి రామలింగనికిచెందినవి 11కథలుపరమానందయ్యగారి శిష్యులకు సంబంధించినవి. 7 కథలు వివిధములైనవి. మొత్తం 44 కథలు.

దీనికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీనభ్యులు శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారి ఉపోద్ఘాతము 4 పేజీల గ్రంథం ఉన్నది.

ఎవరు ఎప్పుడు సేకరించిరో తెలియరానివిగా తెలుగున హాస్య కథలు తెనాలిరామలింగనితో ముడిపడియున్నవి పరమానందయ్య గారి శిష్యుల కథలును ఆరితేరినవే ఐతే వీటిని సంస్కృతమున అనువదించవలసిన అవసరమేమి వచ్చినది అని పాఠకులు ప్రశ్నించవచ్చును. తెలుగువారు ఎట్టి హాస్యకథా వాఙ్మయమును ఆస్వాదించుచున్నారో ఇతర శాస్త్రులవారికి తెలియగలందులకై ఈ వాఙ్మయము వెలువడినది. అదియుగాక తెలుగున పైకథలు చదివినవారు సంస్కృత జ్ఞానమును పొందించుకొనుటకు ఇవి తోడ్పడును. కాని అచ్చు తప్పులు ఉద్దేశమునకు అంతరాయము కల్పింపగలవు.

స్వీకారం

జ్ఞాన రథం

మహాకవి భారతి తెనుగుసేత: కీళాత్తూరు శ్రీనివాసాచార్యులు పు: 72 వెల రూ. 1

ప్రకాశకులు: శ్రీ పార్థసారథి వల్లి సేమన్స్ మదరాసు-14.

మహా భారత విజ్ఞానము

(సంక్షిప్త మహాభారతము)

రచన: శ్రీపురాణపండ రాధాకృష్ణ మూర్తి పు:50 వెల:50 పై.

ప్రకాశకులు: అధ్యాత్మ ప్రచారక సంఘము విక్రమపురి-రాజమండ్రి-1.

శ్రీ రంగనాథ శతకము

రచన: శ్రీ కలవకుంట కృష్ణమాచార్య. ప్రకాశకులు: శ్రీ రామానుజ గ్రంథమండలి పూడూరు: కరీంనగర్ జిల్లా.

తెలుగు రైతు

(వార పత్రిక)

సంపాదకుడు: శ్రీ కె.వి.కృష్ణయ్య బోధన్: నిజామాబాద్.

సోమవారము నుండి
గజ్వేలుకు బస్సులు

హైదరాబాద్, నవం 14

సోమవారం నుండి రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్-గజ్వేలు బస్సు సర్వీసును ప్రారంభించనున్నది మొదటి బస్సు ఉదయం 6-15కు బయలుదేరి 7-30కు గజ్వేలు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో గజ్వేలులో 8 గంటలకు బైలుదేరిన బస్సు 10-15 లకు హైదరాబాదు చేరుతుంది.

హైదరాబాద్-ఎ

మంగళవారం నవంబర్ 16

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా 7-15 ప్రాంజలి (విజయవాడనుండి రిలే), 7-30 ఎ తె, సి. నటరాజ్: క్లాసికెట్ 7-45 సుబద్ధ సంగీత్: 8-00 అం-వా, 8-15 సంకీర్తనం 8-30 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు, 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 అం-వా, 1-40 హి-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్: 2-10 ఉ-వా, 2-20 లక్ష్మీశంకర్, సుశీలా వంజాండయ్య 2-30 ఉన్నత పాఠశాలలకు, ఆంగ్లంలో 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడవలె, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశం, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 దీక్ష ధరలు 7-30 రేడియో వార్తావాహిని 7-45 మన సాహిత్యం ప్రాంతాల చరిత్ర-కర్ణ సిద్ధ సరిహద్దు ప్రసంగం 8-00 మీరు కోరిన పాటలు 8-30 ఢిల్లీనుండి రిలే, 8-45 ఇమాయతీఖాన్: సితార్ 9-50 పార్లమెంటులో నేడు 8-55 వస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గోల్కొండ (ఆంగ్లంలో రూపకం) 10-00 ఎస్. ఎస్ ఖలీకర్: ఖయాల్ నందకుమార్: తబ్లా 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (8365 కిలోసై)
(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ. (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 హైదరాబాదు ఎ వలె, 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం 2-30 హైదరాబాదు ఎ వలె. 3-00 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 వేణువు: నిలయ విద్వాంసుడు 8-50 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రాంజలి 7-30 సంగీత శిక్షణ, 7-45 డి. పశుపతి 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 చిత్తూరు జి. వెంకటేశన్: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, (హైదరాబాదునుండి రిలే), 12-05 గానసుధ 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదునుండి రిలే), 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 అం-వా, 6-05 పురాణ కాలక్షేపం మేడూరి సుబ్బావధాని 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశం, 6-30 గ్రామసుల రేడియోగోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాదునుండి రిలే). 7-45 చిత్తరంగిణి 8-00 ఉభయకుశలోపరి 8-15 లలిత సంగీతం, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-45 వాద్య సంగీతం. 8-55 వస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 రామసంగీతం, 9-30 దోమాడ చిట్టిఅబ్బాయి: నాదస్వరం 10-00 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

19-11-65 శుక్రవారం మ॥ 12-15కు
గొప్ప విడుదల

సుమధుర సులలితమైన జంట రాజేంద్రకుమార్ - సాధన సుమనోహ్లాదినులైన జాణల జంట శంకర్ - జైకిషన్ మిమ్ములను అలరించే మరో కాశ్మీరీ ప్రణయ మోహనగాథ రామానంద్‌సాగర్ వారి:

* ఆర్జూ *

(ఈస్ట్‌మన్ కలర్)



నిర్మాత, దర్శకుడు: రామానందసాగర్
సంగీతం: శంకర్ జైకిషన్

తా: రాజేందర్‌కుమార్, సాధన, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్‌హుసేన్, అచలఖదేవ్, ధుమల్, నానాపాల్సీకర్, మాలిక మరియు మహమూద్.

జమ్‌ఖుద్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30

మరియు ప్రైడ్ బోరంగాబాద్ లక్ష్మి- గుల్బర్గా

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

నవంబర్ 19 వ తేదీ ఉ॥ 11-30 గం.
విడుదల

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి
పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ
మాటలు: ఆచార్య ఆత్రేయ

దీపక్ - హైదరాబాద్ నటరాజ్ - సికింద్రాబాద్

శుక్రవారం 19 నుండి ఆదివారం 21 వరకు రోజు 4 ఆటలు
ఉ॥ 11-30, 2-45, 6-00, 9-30

రాజరాజేశ్వరి-వరంగల్

నేడే చూడండి నేడే చూడండి

రాహత్ మహల్ - ముషీరాబాద్

కీ॥ శే॥ హెచ్. యమ్. రెడ్డి సమర్పించిన

రోహిణి వారి: "ప్రతిజ్ఞ" (కొత్త ప్రింటు)

తా: సావిత్రి, గిరిజ, గుమ్మడి, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి.

ఆటలు: 6-15, 9-15

Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd by ...